సాక్షి

# కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న రమేశ్ కార్తీక్ నాయక్

సాక్షి, హైదరాబాద్: 2024 సంవత్సరానికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాన్ని తెలుగు భాష నుంచి రమేశ్ కార్తీక్ నాయక్ అందుకున్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ భువనేశ్వర్‌లోని ఉత్కల్ విశ్వవిద్యాలయం వేదికగా యువ పురస్కారాలను అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ చేతుల మీదుగా విజేతలకు అందజేసింది. తెలుగు భాష నుంచి రమేశ్ కార్తీక్ నాయక్ తన తొలి కథల సంపుటి 'ధావ్లో- గోర్' బంజారా కథల పుస్తకానికి ఈ అవార్డును అందుకున్నారు. ఈ పురస్కారం అందుకున్న తొలి గిరిజన, పిన్న వయస్కుడిగా (26) రమేశ్ చరిత్ర సృష్టించారు. రమేశ్ రాసిన ధావ్లో-గోర్ బంజారా కథలు తెలుగు రాష్ట్రాల్లోని గోర్ బంజారా అనే గిరిజన సంచార తెగల జీవన శైలికి అద్దంపట్టాయి. ఇదే వేదికపై ఆంగ్ల రచయిత్రి కె.వైశాలి తన మెమోయిర్.. 'హోంలెస్' అనే రచనకుగాను అవార్డును అందుకున్నారు. వీరిద్దరూ హైదరాబాద్‌కు చెందిన వారే కావడం విశేషం.

**'ధావ్లో- గోర్' బంజారా కథలకు సాహిత్య పురస్కారం..**



**బాధ్యత పెంచింది..:** నా అక్షరం మన సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబిస్తే చాలనే ఆలోచనతో రచనలు చేసేవాడిని. నా తొలి కథల సంపుటి ధావ్లో-గోర్ బంజారా కథలకు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పుర స్కారం దక్కడం బాధ్యతను పెంచింది. ఈ పురస్కారం అందించిన స్ఫూర్తితో మరిన్ని రచనలు చేయాలనుంది. నా ప్రయాణంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులు, నా మాతృక గోర్ బంజారాకు ప్రత్యేక ధన్యవాదాలు – రమేశ్ కార్తీక్ నాయక్